క్లుప్తంగా

పీఎం శ్రీ పథకానికి దొనకొండ జెడ్పీ ఎంపిక

దొనకొండ: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి శ్రీ పథకంలో మొదటి దశలో దొనకొండ జెడ్పీ ఉన్నత పాఠశాల ఎంపిక చేయడం సంతోషమని హెచ్ఎం వీవీ రామాంజనేయులు తెలిపారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో ఢిల్లీలో శిక్షణ ఇస్తారన్నారు. ప్రకాశం జిల్లా తరఫున దొనకొండ తాను పాల్గొంటారన్నారు.

ప్రైవేటు బస్సులపై నిఘా

దర్శి: ప్రయివేటు ట్రావెల్స్ పై జిల్లా ఉపరవాణ శాఖ కమిషనర్ ఆర్ సుశీలా ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఎంవీఐ రవికుమార్ తెలిపారు. ఆదివారం బస్సులను తనిఖీ చేశారు.

నేడు భక్తులకు అన్నదానం

గిద్దలూరు రూరల్: మండలంలోని వెల్లుపల్లె రామకృష్ణ ధ్యాన మందిరంలో ఏకాదశి సందర్భంగా బుధవారం భక్తులకు అన్నదానం చేయనున్నట్లు నిర్వాహకులు కాశిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మందిరంలో ప్రత్యేక పూజలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

గిద్దలూరు పోలీసుస్టేషన్‌లో ఆయుధపూజ

గిద్దలూరు రూరల్: విజయదశమి సందర్భంగా స్థానిక పోలీసుస్టేషన్‌లో సీఐ దేవప్రభాకర్, ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఆయుధపూజ చేశారు. ఈ సందర్భంగా పురోహితుడి ద్వారా స్టేషన్‌లోని తుపాకులు, రివాల్వర్లు, తూటాలు, వంటి ఆయుధాలన్నింటికీ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మండల యాదవ సంఘ అధ్యక్షునిగా మూర్తయ్య


పొన్నెబోయిన మూర్తయ్య

దొనకొండ: మండలంలోని వద్దిపాడు గ్రామానికి చెందిన పొన్నెబోయిన మూర్తయ్య మండల యాదవ సంఘం అధ్యక్షులుగా ఎంపికయ్యారు. మూర్తయ్యను యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్రా శ్రీనివాసయాదవ్, జిల్లా అధ్యక్షుడు చవల రమేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఇచ్చిన శ్రీనివాసయాదవ్, రమేష్ యాదవ్‌లకు మూర్తయ్య కృతజ్ఞతలు తెలిపారు.

28న మాలకొండ ఆలయం మూసివేత

వలేటివారిపాలెం: ఈ నెల 28న శనివారం మాలకొండ దేవాలయం సాయంత్రం 4 గంటలకు మూత వేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. అక్టోబర్ 29 తెల్లవారు జామున 1.05 గంటల నుంచి 2.22 గంటల వరకు పాక్షికంగా చంద్ర గ్రహణం కనిపిస్తుందని తెలిపారు. భక్తులు 4 గంటల్లోపే దర్శనం చేసుకోవాలన్నారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వీజ మాసం, శతభిష నక్షత్రం, ఏకాదశి తిథి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర మంగళవారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచహారతుల పూజ నిర్వహిస్తారు. స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.


ఎమ్మెల్యే కేపీని సన్మానిస్తున్న వాసవీమాత ఆలయ కమిటీ సభ్యులు


గొట్లగట్టులో కుంకుమార్చన పూజలు


పుల్లలచెరువు: బతుకమ్మను ఊరేగిస్తున్న భక్తులు

జయహో దుర్గా భవానీ..

- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- సామూహిక కుంకుమార్చనలో మహిళలు
- ఉత్సాహంగా సాగిన పార్వేట
- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఆయుధ పూజ


తర్లుపాడులో గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


తర్లుపాడు అంకాళమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న జెడ్పీటీసీ


మార్కాపురం పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజ


పూజలు నిర్వహిస్తున్న ఏఈ

మార్కాపురం టౌన్: దసరా పర్వదినాన్ని మార్కాపురం నియోజకవర్గ ప్రజలు భక్తిశ్రద్ధలతో సోమ, మంగళవారాల్లో నిర్వహించారు. దసరా సందర్భంగా వాసవీమాత కనకదుర్గ, విజయదుర్గగా, శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారు ప్రత్యేక అలంకారంలో, మార్కండేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు పార్వతిదేవిగా, బంగారమ్మ ఆలయంలో బంగారమ్మదేవిగా, సత్యనారాయణ స్వామి ఆలయంలో అమ్మవారు రమాదేవిగా దర్శనమిచ్చారు. వాసవీమాత ఆలయ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బుశ్శెట్టి నాగేశ్వరరావు, కార్యదర్శి సూరె వెంకట సుబ్బారావు, కోశాధికారి రామడుగు రమేష్ ఏర్పాట్లు చేశారు. ఈవోలు చెన్నకేశవరెడ్డి, శ్రీనివాస రెడ్డి, ఆలయ చైర్మన్ పి.కేశవరావు పూజలు చేశారు.

ఉత్సాహంగా పార్వేట

సోమవారం సాయంత్రం స్వామివారి పార్వేట ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఉభయదేవేరులతో కలిసి స్వామివారి ఉత్సవమూర్తులకు నగరోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, పాలకమండలి చైర్మన్ పి.కేశవరావు, సభ్యులు, వైస్ చైర్మన్‌తోపాటు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీని సన్మానించారు.

పోలీసుస్టేషన్‌లో ఆయుధపూజ

మార్కాపురం పోలీసుస్టేషన్‌లో విజయదశమి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ ఎస్సై కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయుధ పూజ చేశారు. ఎస్సైలు సువర్ణ, వెంకటేశ్వరనాయక్, ఏఎస్సై వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్సై కృష్ణుడు, రూరల్ ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

తర్లుపాడు మండలంలో..

తర్లుపాడు: స్థానిక రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో అమ్మవారిని అర్చకులు రమణాచార్యులు, సాయికుమార్, పవన్‌కుమార్ ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పార్వేట ఉత్సవంలో ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. స్థానిక అంకాళమ్మ దేవాలయంలో జెడ్పీటీసీ వెన్నా ఇందిరా హనుమారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. తర్లుపాడు, నాగేళ్లముడుపు, తుమ్మలచెరువు, మేకలవారిపల్లి, గానుగపెంట సబ్‌స్టేషన్లలో విద్యుత్ ఏఈ హనుమానాయక్ ఆయుధపూజ నిర్వహించారు.

కొనకనమిట్ల మండలంలో..

కొనకనమిట్ల: మండలంలోని అన్ని ఆలయాల్లో వాసవీకన్యకాపరమేశ్వరిదేవికి కుంకుమార్చన పూజలు విశేషంగా నిర్వహించారు. గొట్లగట్టులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మహిళల కోలాట ప్రదర్శన భక్తులను అలరించింది.

విజయలక్ష్మీదేవిగా వాసవీమాత

బేస్తవారిపేట: స్థానిక వాసవీకన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారిని మంగళవారం విజయలక్ష్మీదేవిగా అలంకరించారు. లలితాంబికాదేవి ఆలయంలో అమ్మవారు మహాగౌరిగా, మండలంలోని సోమవారిపేటలో చౌడేశ్వరీదేవి, గొట్టమిండ్ల సమీపంలోని కోటసత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారు భక్తులకు మహిషాసురమర్ధినిగా దర్శనమిచ్చారు. మంగళవారం సాయంత్రం జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో పారివేట ఉత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై దేవతామూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు.

పెద్దారవీడు: దసరా పండగను పురష్కరించుకొని మండలంలోని రాజంపల్లి సమీపంలో శ్రీ గొడ్రాలి కొండ తిరుమలనాథస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారికి, పెద్దారవీడు గ్రామంలో అంకాళమ్మ దేవతకు మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు భవానీప్రాద్ ఆధ్వర్యంలో రాజ్యలక్ష్మీ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, అలంకార సేవలు చేశారు. చుట్టు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపురసుందరీదేవి ఆలయంలో మహర్నవమి రోజున సిద్ధిదాయిని అలంకారంలో అశ్వవాహన సేవ వైభవంగా జరిగింది. త్రిపురాంతకం దసర నవరాత్రుల్లో భాగంగా అశ్వవాహనంపై సిద్ధిదాయిని అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉత్సవంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శరన్నవరాత్రుల్లో భాగంగా విజయ దశమి పర్వదినాన్ని మంగళవారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విజయ దశమి సందర్భంగా వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీవిజయలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు బెదరె రాంప్రసాద్‌శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో అమ్మవారికి లక్ష కుంకుమార్చన తదితర కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి సుదర్శనాచార్యులు నిర్వహించారు. గ్రామదేవత పోలేరమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

గిద్దలూరు రూరల్: దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు సోమవారం, మంగళవారం భక్తిశ్రద్ధలతో ముగిశాయి. పట్టణంలోని వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారిశాలలో అమ్మవారు సోమవారి ధనలక్ష్మీదేవి అలంకరణలో మంగళవారం విజయలక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారి మూలవిరాట్ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు కుసుమహరనాథ స్వామి ఆలయం నుంచి పెద్ద ఎత్తున గంగాజలాలతో కలశాలను ధరించి ఊరేగింపుగా అమ్మవారిని దర్శించుకుని అభిషేకించారు. శమీదర్శనం, కోలాటం ప్రదర్శించారు. చండీ యాగం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. వీరన్న బావి సమీపంలో కాళికాంబ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. నల్లబండ బజారులోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని మహిషాసురమర్ధిని, రాజరాజేశ్వరి అలంకరణలో అలంకరించారు. నరవ రోడ్డులోని కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సీవీఆర్ సేవా సంస్థ అధ్యక్షుడు వైఎస్సార్ సీపీ నాయకులు చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. కాశినాయన కుంట గాయత్రిమాత ఆలయంలో గాయత్రిపరివార్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఆయుధ పూజ

పుల్లలచెరువు: దసరా పండగను పురస్కరించుకుని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం ఆయుధ పూజ చేశారు. పుల్లలచెరువు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీహరి ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. స్టేషన్‌లోని ఆయుధాలను వేదపండితుల మంత్రాల మధ్య జమ్మి ఆకులతో ప్రత్యేక పూజలు చేశారు. పోలీసు సిబ్బంది, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

దసరా నవరాత్రులను పురస్కరించుకుని స్థానిక రామాలయంలో ఎనిమిది రోజుల నుంచి బతుకమ్మ సంబరాలను స్థానిక మహిళలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రోజూ రాత్రి మహిళలు బతుకమ్మకు ప్రత్యేక పూల అలంకరించి పూజలు చేశారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మగా బతుకమ్మను పూజిస్తామని చెప్పారు. దసరా పండగ రోజు బతుకమ్మ ప్రతిమను గ్రామ పురవీధుల నుంచి పాటలు పాడుకుంటూ ఊరేగింపు నిర్వహించి స్థానిక కాటివీరన్న చెర్వు వద్ద పూజలు చేసి జలధిలో నిమజ్జనం చేస్తారు.

కంభం: దసరా పండగను భక్తులు మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శరన్నవరాత్రుల్లో భాగంగా సోమవారం అమ్మవారు మహంకాళీ దేవి అలంకరణలో, మంగళవారం విజయలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు పట్టణంలోని రామాలయం, వెంకటేశ్వరస్వామి ఆలయం, అమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు చేశారు.


పెద్దదోర్నాలలో..


గిద్దలూరు: అమ్మవారిశాలలో చండీయాగం చేస్తున్న భక్తులు


కురిచేడు: అలరించిన మహిళల కోలాటం


దర్శి: అమ్మవారి ఆలయ అలంకరణకు పూలు కడుతున్న భక్తులు


బేస్తవారిపేట: విజయలక్ష్మి అలంకారంలో వాసవీమాత


పెద్దారవీడులో అంకాళమ్మ దేవత


సిద్ధిదాయిని అలంకారంలో బాలాత్రిపురసుందరీదేవి


ప్రత్యేక అలంకరణలో కన్యకాపరమేశ్వరి


మార్కాపురం : దసరా మండపంలో చెన్నకేశవ స్వామివారు


దొనకొండ: ఉజ్జయినీ మహంకాళిగా ఈశ్వరీదేవి


మారెళ్లలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


విజయలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు

దాతృత్వం చాటుకున్న బూచేపల్లి


దుస్తులు పంపిణీ చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి


నూతన గృహ ప్రవేశం చేస్తున్న బూచేపల్లి కుటుంబం

దర్శి: జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, నందిని దంపతులు దసరా పండగ సందర్భంగా దాతృత్వం చాటుకున్నారు. నగర పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. నూతనంగా నిర్మించి తమ గృహంలో పనులు పూర్తి చేసి విజయదశమి రోజున కుటుంబ సమేతంగా గృహప్రవేశం చేశారు. అనంతరం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరయ్యారు. ఆర్యవైశ్య సంఘనాయకులు సత్కరించారు. అనంతరం బసిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొప్పుల చిన్న వెంకటేశ్వర్లుకు జగనన్న సురక్ష కార్యక్రమంలో వెంకాయమ్మ ఇచ్చిన హామీ మేరకు ఒంగోలు వైద్యులచే పరీక్షలు చేయించి రూ.12వేలు విలువ గల వినికిడి యంత్రాన్ని అందజేశారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, మాజీ సాగర్ కుడికాలువ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవారెడ్డి, ఆవుల శివారెడ్డి, రమణారెడ్డి, సూరె చిన్నసుబ్బారావు, కొల్లా ఉదయభాస్కర్, చీదెళ్ల బసవయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సాయి మందిరాల్లో పుణ్యతిథి పూజలు

మార్కాపురం: షిర్డీ సాయిబాబా మందిరాల్లో విజయ దశమి పండగ సందర్భంగా బాబా పుణ్య తిథి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జవహర్‌నగర్ కాలనీ, శ్రీసాయినగర్‌లోని సత్సంగ మందిరంలో నిర్వాహకులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆర్.రామచంద్రరావు, గోపాలుని హరిహరరావు ఆధ్వర్యంలో పూజలు చేశారు. విష్ణు, లలిత సహస్ర పారాయణం, గురుచరిత్ర పారాయణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. జిల్లా వైద్యశాలలోని రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేసి, పేదలకు అన్నదానం చేశారు. అలాగే నెహ్రూ బజార్‌లోని సాయిబాబా మందిరంలో బాబా పుణ్యతిథిని పురస్కరించుకుని ప్రత్యేకంగా సమాధి అలంకరణ చేశారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పేరం సత్యనారాయణ, గోపాలుని హరిహరరావు, కోశాధికారి నాగరాజు ఆధ్వర్యంలో భక్తులకు చపాతీలు, తీర్థప్రసాదాలు అందజేశారు. సుమారు 500 మందికిపైగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.


ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

ఆలయ అభివృద్ధికి రూ.3 లక్షల విరాళం

పామూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి ఆలయం వద్ద నిర్మించతలపెట్టిన మహాప్రాకార నిర్మాణానికి దాతలు రూ .3 లక్షల విరాళం ప్రకటించారు. మంగళవారం గుంటూరు జిల్లా ఫిరంగిపురం గ్రామానికి చెందిన రావిపాటి లక్ష్మి, నరేంద్ర, శ్రీమతి అమరావతి ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈవో జి.రమణారెడ్డిలకు అందజేశారు.

కందుకూరు: అంకమ్మతల్లి ఆలయ నిర్మాణానికి టీఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రవికుమార్, సతీమణి శివకల్యాణి రూ. 1,00,001 విరాళాన్ని కమిటీ సభ్యులకు ఆదివారం అందించారు. మండప నిర్మాణం కూడా విజయవంతంగా పూర్తి చేస్తామని సభ్యులు చెప్పారు. గ్రామదేవత వారసత్వ ధర్మకర్త దివి లింగయ్యనాయుడు, వెంకట్‌రెడ్డి, మురళీకృష్ణ, మాలకొండయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం


పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న ఎంపీపీ మురళీకృష్ణ

కొనకనమిట్ల: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా అందరం కలిసి కట్టుగా పనిచేద్దామని ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చినారికట్ల గ్రామంలో పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. చినారికట్ల పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులతోపాటు ఇంకా పరిష్కరించాల్సిన సమస్యలపై చర్చించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పంచాయతీకి మంజూరయ్యే నిధులతో మరికొన్ని అభివృద్ధి పనులు చేపడదామని చెప్పారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ అఖండ మెజార్టీతో గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నవంబర్ 1, 2 తేదీల్లో చినారికట్ల సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సర్పంచ్ జి.అనూరాధ వెలుగొండయ్య, ఎంపీటీసీ ఉడుముల ధనలక్ష్మి, బంగారురెడ్డి, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ కంది వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

గిరిపుత్రులపై దాడి అమానుషం

బల్లికురవ: గిరిపుత్రులపై అఘాయిత్యాలకు పాల్పడి సాహిమూక అత్యాచారం చేసిన నిందితులను తక్షణమే కఠినంగా శిక్షించాలని సీఎం రాష్ట్ర నాయకురాలు పీ. రమాదేవి డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి మండలంలోని కూకట్లపల్లి గ్రామంలోని యానాది సంఘంలో గిరిపుత్రులతో ఆమె మాట్లాడారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రం, ధర్మపురి జిల్లా వాచాతిలో జరిగిన ఘటనపై ఆమె మాట్లాడుతూ అక్కడ నిందితులకు శిక్ష పడేవరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య, మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు.

వైభవంగా గోవిందుని కళ్యాణం


స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మార్కాపురం: శ్రవణా నక్షత్రం సందర్భంగా సోమవారం గుండ్లకమ్మ నది ఒడ్డున కొలువై ఉన్న కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, కంభం రోడ్డులోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణం కనుల పండువగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఉభయదాతలు కళ్యాణ ఉత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు చక్కా మాలకొండ నరసింహారావు, ధర్మకర్తలు, అర్చకులు నరసింహాచార్యులు పాల్గొన్నారు.